475) శ్రీ

ప॥ ఇంతటా హరినేకాని యెందునను గాన నన్ను । కొంత నాకు దెలుపరో గురువులాల ॥

చ॥ తనువూ హరియే తలపూ హరియే । వినికి మనికియును విష్ణుడే ।
కనుగొనుచూపులు కమలనాభుడే । యెనసి జీవునిశక్తి యేడనేడ నున్నదో ॥

చ॥ లోకమెల్ల మాధవుడే లోనెల్ల గేశవుడే । వాకును కర్మము శ్రీవైకుంఠుడే ।
చేకొని చైతన్యమెల్ల శ్రీనారాయణుడే । యీాకడ నేననువాడ నేడ నుండువాడనో ॥

చ॥ వెనకను కృష్ణుడే వెస ముందచ్యుతుడే । కొనమొదలు నడుమ గోవిందుడే ।
యెనయగ శ్రీవేంకటేశుమయ మింతాను । అనుగు నాస్వతంత్రమది యేడనున్నదో ॥